ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 22-12-1963

సాలార్ జంగ్ మ్యూజియంలో నేడు మనకు కనిపించే అపురూపమైన కళాఖండాలన్నిటినీ ఆ వ్యక్తి తన జీవితకాలంలో సమకూర్చ గలిగాడంటే సమదం కష్టసాధ్యమే అయితే ఆ ఘనత సాలార్ జంగ్‌కు ప్రాప్తించింది. ఫ్రెంచిరాజు 14వ లూయీ గృహోపకరణ వస్తువులుగా వాడిన వాటిలో కొన్నింటిని సాలార్ జంగ్ మ్యూజియంలో చూడవచ్చు.

సీరియల్ నవల:

రంగపతి

(గతవారం తరువాయి)

భగీరథమూర్తి యింటికి సింహాద్రితో పాటు మలేసూమకూడా వస్తున్నాడు. మలేసూను తడవతడవకీ రావటము భగీరథమూర్తికి ఇష్టం లేదు. అయితే యీ సమయంలో ఇలాటి కరీరరతకులుంటం అతనికి కొంతైనా అవసరం. మువవలువగ కూర్చున్నాడు, కాని మువవలువల్ల అతనికి కేం భయంలేదు. అతనికి వగతీర్చు కొత్త మార్గమేమిటో తెలీదు. తాను పతిక తడువుకుంటూ ఉంటాడు. తన పుస్తకాలు, చుట్టాలు పోలాల్లో పనిచేసు కుంటూవుంటారు, పత్రికలు చదువు కుంటున్నంత మాత్రాన, పొలములోపని మానుకున్నంత మాత్రాన వగలు తీరు తాయా? అయితే అతడే యీ వూళ్ళో అతనికానికి ముందుదారి తీశాడు ఇదే అతడు. మలేసూను పంపోద్రి యిద్దరూ భగీరథమూర్తిమేడకు. తరచు వెళ్తుంటా డని మువవలువకు తెలిసింది. మువవలువకే తాను, వూళ్ళో చాలామందికి తెలుసు. అదుగుతౌడీలకు లండనునుంచి వచ్చిన మువవలువ మద్దతు చేస్తున్నాడు. ఊరు భవి ష్యత్తు ఎలావుంటుందో నీమని వూహించు కోవాలి.

భగీరథమూర్తి తనకున్న తెలివి తేటల్ని ఉపయోగించి ఊరు తగాదాకే వినియోగించుకో టలు లేదు. అతనికి డబ్బు సంపాద నకు మార్గాలు తొక్కుతుంది. ఒకసారి ఒక అనువాదకుడ్ని, చాకలిమడే లను తీసికొని ఒక వెనుకబడ్డ జాలా కు వెళ్ళాడు చిన్నకారుతోసహా అది పాగాకువండంలో ప్రదేశము. అతన్ని చూచినవారి ఆ శాలూకాలోని పల్లెలు ఉన్నవోయారు. ఎవరో తెల్లదొర సీమ ముఖ్యవిద్యాదని గుమిగూడారు. ఊరూ వాడంగి భగీరథమూర్తి యింగ్లీషులో మాట్లాడుతుంటే అనువాదకుడు తెలుగు చెప్పుతుంటం ఎంతగొప్పగావుంది! తన కిచ్చిన ఫారెము టుబాకో కంపెనీలతో మంచిఫలముందని, ఈ శాలూకాలో పాగాకు రైతులు. పొగాకు అమ్మకంలో వల్లలా జరుపబడుతున్నారని. పొగాకును ఉత్పత్తులు కారుచౌకగా కొనుక్కెళ్ళి మోసగిస్తూ ఏడ్చి చుతున్నా రని. ఈ వాదలన్నీ తొలగిపోవాలనే ఉం దని టుబాకో కంపెనీ వారు" అనువాదకులనీ, దాన్ని త్వరలో ఉత్పాదన యిలా ప్రచారిస్తున్నానని దానికి గాను ఎకరానికి 10 రూపాయల కౌలు వసూలుచేసి యివ్వవలసిందనీ అనువాదకుడు చెప్పి దానికి సంబంధిం చిన అంచు వేసిన కాగితాలూ, అవీ చూపించి ఆ శాలూకాలో దాదాపు 10 వేల రూపాయలు వసూలుచేసికొని వెళ్ళాడు తన వూళ్ళోకూడా రోడ్లకు ఇంచుమించి పని కట్టుకుంటే 10 వేల రూపాయలు వచ్చాయి ఇవన్నీ తీసు కుని మిలగానికో ఉద్యోగాలు సులభ మైనవి ఉద్యోగాలు యిచ్చి ఊరును బాగుచేయడమనిచెప్పి లోకాయి వెళ్ళా డు భగీరథమూర్తి ఈమోసము తలుచుకుని ఆ శాలూకా పెద్ద మను ష్యులు రెండుసార్లు మేడదీపుర వచ్చారు కానీ ఏంచేస్తారు? అతను చిక్కలేదు. ఈ కథ వాళ్ళు మరచిపోయిన తరువాత ఎప్పుడో అయిపెల్లకు లోకాయి నుంచి దిగాడు.

సాయంకాలము అరుగంటల సమయం మార్కుని బంగారు కిరణాలు మండపము మీదా, రాతిస్తంభంమీదా, కనిపిపడి వద్దమున్న రావిచెట్టుమీదా పడుతున్నయ్ ఆవులు అంబారావాల్తో పొలాలనుండి ఊళ్ళోకివచ్చి ఆలశావరి ఎక్కడో దూర మునఉన్నా తను తమ యజమానుల కొట్టాలను గుర్తుపట్టి పోతున్నాయ్. ఆ సాయంకాల సమయములో ఊరుప్రశాం తముగాకూడా నిశ్శబ్దంగానూ ఉంది. ఎవరో ఒకవ్యక్తి ఎక్కడనుంచి వచ్చాడో మండ పములో ఒంటరిగా నంది విగ్రహము ముందు కూర్చున్నాడు. మోకాలుమీద సుద్యలో చూస్తున్నారు. ఆ వ్యక్తికి అక్కడ కూర్చోవటం విసుగనిపించింది. తనచుట్టూవున్న నిశ్శబ్దతను పోగొట్టు కోవాలని అతను కంఠమెత్తి ఒకపద్యము అన్నాడు. ఆ పద్యము తీయని అలలతో వలయాకారముగా తిరిగి మండపము చుటూ పరిభ్రమణం చేసింది. ఇంకొక పద్యము పాడాడు. ఇంకొక పద్యము పాడాడు. ఆ పాటనుండి వెలువడినరాగ ధ్వాయలు ఆవందచక్రాల్లా బుడగల్లా, పొంగి, పొంగి, వరదనీరులా ఆఆరుగులకు ఎగదట్టింది. రాగస్వరమువిన్న పాముల్లా అరుగులమీదనుంచి ఒకొక్కడు లేచాడు మెల్లమెల్లగా కదలి వాళ్ళు జాలరివల్లో చిక్కినచేపల్లా రెపరెపలాడే హృదయా లతో మండపములోనికి వచ్చి ఆ వ్యక్తి చుట్టూ కూర్చున్నారు. ఆదృశ్య ఎంత మనోహరమైంది. ఇంతమందిని తనమధుర కంఠముతో ఆకర్షించిన ఆ గానమూర్తి ఎవరు? గోవులకు పిల్లనగ్రోవి పాటవలె అక్కడరాశిగా కూర్చోబెట్టిన ఆ మధుర గాయకుడు ఎవరు? ఎవరోకాదు మురా రియే మురారి అదృశ్యము చూచి పుల కించిపోయాడు తనలో తాను. అరుగుల నిరజిమ్మబడి చెల్లాచెదురుగా వున్న వ్యక్తు లమఒకగుంపుగాచూచి మురారిఉప్పొంగి పోయాడు. వాళ్ళనుచూచి "మీరుపాడ కారా?" అన్నాడు మురారి. అందరూ

(మిగతా 4వ పేజీలో)

దుర్గానంద్

తల ఆనించికూర్చున్న అతన్ని దూరా న్నుంచిచూస్తే వేమన మండపములో కూర్చున్నాడా అనిపిస్తుంది. అప్పుడప్పు డతడు తలపైకెత్తి నలువైపుల చూస్తు న్నాడు. మండపానికి దగ్గర్లో రెండు గుళ్ళున్నయ్. మండపము చెరాలా మీద ఎత్తుగావుంది. మండపానికి తూర్పువైపు నకు అనుకునే, పడమటివైపు బజారునకు అనుకుని పెద్దపెద్ద భవంతులున్నాయ్. ఆరెండు బజార్లమధ్యనున్న మండపము, రెండు ఒడ్డుల మధ్యనున్న ద్వీపములా కన్పించుతుంది ఆరెండు సొలుపులలోని ప్రతిభవతికీ పెద్దపెద్ద గచ్చు అరుగు లున్నయ్. ఆ అరుగులమీద ఒకరిద్దరు అ యిళ్ళకువెందిన యజమానులు చెదురు చెదురుగా కూర్చునివున్నారు. వాళ్ళలా బిక్కుబిక్కుమని కూర్చుని వుండటము అతనికి ఏమీ బాగాలేదు ఒకరి నొకరు కలువరు. మాటలుచెప్పుకోరు నవ్వు కోరు. ఇదేమి జీవితం? చాలా విచిత్ర ముగాఉందే? పనిపాటలుచేసికొనే పాటక ప్రజలలాగానూ, గుంపులు గుంపులుగా పోయే అవులలాగానూవాళ్లుకలసిమెలసి వుండటం నేర్చుకోలేదా? వీళ్ళకి ఆడాలని పాడాలనిలోలోపల కోరికతీరిక లేకపోవడము లేదా? ఎందుకులేదు. వీళ్ళకి ఆడాలని పాడాలనివుంది. కాని ఎవరాడిస్తారు? వీళ్ళజీవితం ఎత్త ఇరుకుగా తయారై యింది? వేదరు విషయాలు చెప్పుకోరు పుస్తకాలసంగతి చెప్పుకోరు సినిమాలు, ఆటలు, పాటలు ఎవీ వీళ్ళకు పట్టినట్టు లేదు. వేళకు తిని ఆ అరుగులమీద అలా కూర్చుని మళ్ళీరాత్రి భోజనము వేళకు లేచిపోవటమే వీళ్ళపని ఇలాటివాళ్ళకు ఎత్త సేవటికి పొద్దు గ్రుంకుతుంది? వీళ్ళ దగ్గర పనిచేసే పాలేరుకు పొద్దు పాటు లేదు. వీళ్ళుమాత్రము ఏంచేయాలో తోచక పతిమత మౌతున్నారు. వళ్ళవ రైలుబండివుంది ఏంటోలో గుంటూరో వెళ్ళరాదో! వెళ్ళి అక్కడ మాత్రము తనేదేముంది ఒక అడా కాఫీ ఒక పావలా సినిమాచూచి రావటమేగదా!

అరుగులమీద వాళ్ళుకూడా మండప ములోకూర్చున్న ఆ వ్యక్తివంక మధ్య

అటు వెన్నెల- ఇటు చీకటి

ఆ సంఘటన గుర్తుకొచ్చినప్పుడెల్లా ఈ జీవితం ఒక చిక్కుముడివంటిదని అనిపిస్తూ వుంటుంది. అటు వెన్నెలా, ఇటుచీకటి, అటు కల్లోలమూ ఇటు నిర్మలమూ-ఈరెంటి సమ్మిశ్రమే జీవిత మనిపిస్తూవుంటుంది సుఖమూ-దుఃఖమూ ఈరెండిటి కలయికే మారుపేరే జీవితమని పిస్తుంది

తొమ్మిదిన్నరకల్లా మాఆవిడ శాలే జీకి వెళ్ళిపోవాలి. దాదాపు రెండు అటూయిటూగా వేసుకూడా ఆఫీసుకు అప్పుడే వెళ్ళాలి కాని గతవారం రోజుల నుంచి వంటమనిషి మానుకోవట వల్ల

కథానిక

వాళ్ళ యాతనలకు గురికావలసి వస్తు న్నది. కప్పించిన ప్రతిస్నేహితుడికి మాయిబ్బందిని గురించి చెప్పాను. చివ రకు ఎలాగైతేనేం ఒకరోజు సాయంత్రం మాస్టారు కడతేరాయి. నా మిత్రు డొకడు వుత్తరమిచ్చి ఒక వంటమనిషిని పంపించాడు. ఆమె చంకన ఒకబిడ్డ కూడా వున్నాడు. ఆమెతెచ్చిన ఉత్త రం చదివి లోపలికి రమ్మన్నాను. ఆమె చౌకరకంచీరె. జాకెట్టుధరించింది. చీరెకు అక్కడక్కడ చిరుగులున్నాయి. మొహాన బొట్టులేదు వయస్సు పాతికసంవత్సరాలుంటాయేమో! మనిషి అంత అందమైనది కాకపోయినా, విశారి మాత్రంలేదు మిత్రుడుప్రాసిన ఉత్త రం చదివినమీదట తెలిసిన విషయమేమి టంటే-ఈమె వంట దివ్యంగా చేస్తుందట! నిన్న మొన్నటివరకు అతనికి తెలిసిన ఒక ఆఫీసరుయింట్లో వంట చేసిందట! ఆ ఆఫీ సరుకు బొంబాయి ట్రాన్స్‌ఫర్ కావటం వల్ల వాళ్ళింటికి వచ్చిందట!

సుశీలను కేకవేశాను. ఆమె బయట కొచ్చి విషయమంతా తెలుసుకొని చాలాసేపుతర్కించింది. కాని వదినిమిహా లయ్యాక ఆమె మొహంలో ఒక్క సారిగా మార్పువచ్చింది.

"నీ పేరేమిటమ్మా?" ఆ మె వైపు పరీక్షగాచూసి మా ఆవిడ అడిగింది.

"వరలక్ష్మి అండీ!"

"అయితే మీఆయనేం చేస్తున్నాడు"

ఈ ప్రశ్న అడిగింపోలేదో, ఆమెకళ్ళ వెంట నీళ్ళు ధారగా ప్రవహించాయి. చీరెతో కళ్ళుతుడుచుకొని "పిచ్చివాడై దేశాలవెంట వెళ్ళి పోయాడండి!" అని అన్నది—గద్గద కంఠంతో.

"ఏవూరుమీది?" మా ఆవిడ ప్రశ్న.

మా ఆవిడ యిలా ఆమెను ప్రశ్నల మీద ప్రశ్నలు అడగటం నాకిష్టం లేక పోయింది. కాని చేసేదిలేక నేను వాళ్ళ సంభాషణ వింటూ కూర్చున్నాను.

ఆమెది తెనాలిదగ్గర ఏదో పల్లెటూ రని, పుట్టిల్లు, అత్తగారిల్లు కూడా ఆ వూరేనని, ఆ వూళ్ళో తనకు ఒకముసలి తల్లి మినహా మరెవరూలేరని, సంవత్స రం నుంచి యిలాగే వంట చేసుకొని బతుకుతున్నానని, చంకలోవున్న బిడ్డ తన కొడుకేనని. వాడి వయస్సు మూడు సంవత్సరాలైనా నడవలేడని. ఎక్కడ కూర్చోబెడితే అక్కడే కూర్చుంటాడని కుర్రవాడు పెరగటం లేదని, ఇలాగే ఎన్నెన్ని విషయాలో ఆమెచెప్పుకున్నది. మా ఆవిడకు ఆమెకథ విన్నమీదట ఎటు వంటిభావం కలిగిందో చెప్పలేకు గాని వాకు మాత్రం ఆమెపట్ల ఎంతో పూజ్య భావం ఉద్భవించింది.

"బాగానే వుందిగాని- ఈ అవారో గ్యంగావున్న కుర్రవాణ్ని మీ తల్లిదగ్గర వదిలిపెట్టి రాలేకపోయావా?" అనిఅన్నది మా ఆవిడ కొంచమైనా జాలి చూప కుండా,

"అమ్మా! ఎంతఅవారోగ్యంగావున్నా వీడంటే నాకు ప్రాణంతో సమానమండి! వీడి తండ్రి పిచ్చివాడై దేశాల మీద పోయినప్పటి నుంచి వీణ్ని చూసుకునే బతుకుతున్నాను. అదీగాక వీడు నన్ను వదిలివుండలేడు" అని ఆమె చెబుతుంటే నా హృదయం ద్రవించింది మాతృ హృదయం ఎటువంటిదో నాకా రోజున బోధపడింది.

"పిచ్చిదేముంది తల్లీ! ఎక్కడ కూర్చో బెడితే అక్కడే కూర్చుంటాడు. తల కూడా అటూఇటూ సరిగా కదపలేడు. వనికిఎటువంటిఆటంకమూవుండదులెండి" అని ప్రాధేయ పడుతున్నట్టు చెప్పు కున్నది.

చివరకు నేనుకూడా చెప్పిన మీదట మాఆవిడ ఒప్పుకున్నది. తక్షణమే ఆమె పనిలో చేరింది

వరలక్ష్మి వంట చేయడంలో అందె వేసినచెయ్యి అనే విషయం ఆ రెండో రోజునే తెలిసింది వంట చెయ్యడమే కాకుండా ఇంటి పనులు కూడా ఆమె ఎంతో చాకచక్యంగాచేసేది. ఆమె చెప్పి నట్టుగానే ఆ మేకిడ్డ ఎక్కడ కూర్చుంటే అక్కడే కూర్చునేవాడు. లేకపోతే నిద్ర పోయేవాడు మధ్య మధ్యలో "నా బాబు' నా బాబు: "అని మురిసి పోతూ వుండేది అందరిలాగా అల్లరి చేయడని మురిసిపోతూ వుండేది కాని వాడు లేచి నడవడంలేదే అనేదిగులే ఆమెకు వుండేది కాదు.

నేను చాలాసార్లు అనుకున్నాను- ఆకుర్రవాణ్ణి డాక్టరుకుచూపించి చికిత్స చేయించాలని! కాని ఆఖర్చు నయం కావాలంటేవెయ్యిరూపాయలన్నాళ్ళుర్చు పెట్టవలసి వుంటుందని ఒక డాక్టర్ మిత్రుడు చెప్పడం వల్ల ఆ విషయానికి ఫుల్‌స్టాప్ పెట్టేశాను. పైగా సుశీలకు ఇలాంటివి ఏమాత్రంనచ్చవు. ఆకుర్రవా డంటేఆకాశంతోసమభూతి కాని సుశీలకు ఆ పిల్లవాణ్ణి మాటిమాటికీ అసహ్యించు కుంటూ వుంటుంది. కాళ్లూ, చేతులూ

(మిగతా రేవ పేజీలో)

డి. యం. లత



సాలార్ జంగ్ మ్యూజియంలోని ఈ జిప్సియన్ విభాగంలో ప్రాచీనకాలపు సమాధుల నుండి బయటపడిన అమూల్యమైన వస్తువులను ఈ చిత్రంలో చూడవచ్చు.

చైనావారుమరచినవేలు

చైనా ప్రజారిపబ్లిక్ అస్తిత్వం లోకి వచ్చిన మొట్టమొదటి రోజుల నుంచి సోవియట్ దేశం కొత్తగా యేర్పడిన ఆ ఆసియా సోషలిస్టు రిపబ్లిక్‌కు అన్ని విధాల తోడ్పడుతూ వచ్చింది. సంపూర్ణ సమానత్వం ప్రాతిపదిక మీద సోదర సహాయాన్ని చేస్తూ వచ్చింది.

తూర్పున వున్న తన పొరుగు దేశా నికి సహాయం చేయటంలో సోవియట్ దేశానికి స్వార్థ దృష్టి యేమీ లేదని వేరే చెప్పనవసరం లేదు. సోవియట్ దేశం చైనాకు యుద్ధం మూలంగావిచ్ఛిన్నమై పోయిన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించు కోటానికీ, ఆధునిక పరిశ్రమలను నిర్మించుకోటానికి వ్యవసాయాన్ని యాంత్రీకరించుకోటానికీ సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు పునాది వేసుకొని తద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమా ణాలను అభివృద్ధి చేసుకోటానికి యెత్త గానో తోడ్పడింది

సోషలిజం మార్గంలో అడుగు పెట్టిన దేశ కోట్ల జనాభాగల దేశం యొక్క ఆర్థిక స్తోమతను బలహీనపెట్టయితే రెండు ప్రపంచాల మధ్య జరిగే పోటీలో సోష లిస్టు ప్రపంచానికి విజయం త్వరగా దక్కకూడుతుందని సోవియట్ ప్రజలు భావించారు

సోవియట్-చైనీస్ ఆర్థిక సంబంధాల గురించిన కొన్ని వాస్తవ విషయాలను యీ సమయంలో వివరించటం సమంజ సంగావుంటుంది. అందువల్లనంటే యిటీవల చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు చైనాకు సోవియట్ దేశం చేసిన సహాయం గురించి నోరు మెదపటంలేదు. కొద్దికాలం క్రితమే వారి నోటివెంట వారన్న మాటలనే వారు మరిచిపోయి నట్లు కనబడుతున్నది.

చైనా ప్రజారిపబ్లిక్ పదమూడవ వార్షికోత్సవం సందర్భంగా మాట్లా డుతూ సోవియట్ దేశంలోని చైనా ప్రజారిపబ్లిక్ రాయబారి లుహ్సియో ఇలా అన్నాడు: "చైనా ప్రజలకు సోవి యట్ ప్రజలు విప్లవం సందర్భంగానూ, నిర్మాణం విషయంలో మా చాలా సహాయం చేసారు. ఈ సహాయాన్ని మేము మెచ్చుకొంటున్నాము. యెన్న టికీ మరిచిపోలేము"

నిజమే, మరిచిపోటానికి వీలులేని విష యమిది. చైనా ప్రజారిపబ్లిక్‌లోని ధేశాన్ని చైనా, ప్రతి పెద్ద పారి శ్రామిక యంత్రాగారంలో, పూర్వో త్తర దిశలోని వ్యవసాయ క్షేత్రాల్లో, చైనా తిరిక్కు నవున్న పర్వత ప్రాంతాల్లో గనులలో అన్సాన్ బాస్ ఫౌండ్రీలలో, చాంగ్‌చున్ మోటారు యంత్రాగారం వద్దు చూపులో, యాంగ్జీనది మీదగల వంతెనలో, తూర్పు సముద్ర తీరంలోని ఓడరేవులలో, పెకింగ్‌లోని అణు రియా క్టరులో వింకియాంగ్‌లోని పెట్రోలియం శుద్ధిపరిశ్రమలో-ప్రతిచోటా సోవియట్ దేశ స్వార్థరహిత సహాయం యొక్క నిదర్శనాలు అగుపడు తూ వుంటాయి. దీనిని "సోవియట్ పోదరుడు" చేసిన సహాయం అని వారే అంటూ వచ్చారు. ఇది బహ్మాండమైన సహాయ మని బహ్మాండమైన అవకాశాలను కల్పిస్తున్నదని అన్నారు

సోవియట్ సహాయంతో చైనా ప్రజా రిపబ్లిక్‌లో నిర్మించబడిన 198 పెద్ద పారి శ్రామిక యంత్రాగారాలలో ప్రతి ఒక్కటీ డిజైన్ల విషయంలో, యంత్రాల విషయంలో అత్యాధునికమైనది. కొన్ని యంత్రాగారాలు సోవియట్ దేశం లోని అలాంటి యంత్రాగారాలకంటే కూడా ఆధునికమైనవి.

సోవియట్ సహాయంతో పునర్నిర్మిం చబడిన అల్వాన్ ఉక్కు యంత్రాగారాన్ని పోలిన ఉక్కు యంత్రాగారం ఆసియా మొత్తంలో వేలేదు, అది సాలిబా ఆరవై లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేస్తుంది. చైనా ప్రజారిపబ్లిక్‌లో ఇంకా యెన్నో ఉక్కు యంత్రాగారాలలో సోవియట్ సహాయంతో నిర్మించబడ్డాయి. చైనా ప్రజారిపబ్లిక్‌లో సోవియట్ సహా యంతో నిర్మించబడిన యంత్రాగారాలు దేశంమొత్తమీదఉత్పత్తిచేయబడుతున్న దుక్కు యినుములో మూడవవంతును ఉక్కులో ఐదింటరెండు వంతులనూ ఉత్పత్తి చేస్తున్నాయి

చైనా ప్రజారిపబ్లిక్‌లో సోవియట్ డిజైన్ల ననుసరించి సోవియట్ ప్రవీ ణులచేత నిర్మించబడిన యంత్రాగారాలు ఆయా రంగాల్లో సామర్థ్యవిషయంలో ఉత్పత్తి విషయంలో అసమానమైనవి వుహాన్ భారీయంత్రనిర్మాణ యంత్రా గారం, లోయాంగ్ ట్రాక్టర్ యంత్రా గారం, తైయువాన్ హ్యాయ్ విద్యుత్ కేంద్రాలు, చిరాంగ్ రసాయ నిక యంత్రాగారం, ఇంకా యితర యంత్రాగారాలు చైనా పారిశ్రామికీ కరణకు యెంతగానో తోడ్పడ్డాయి ఈ యంత్రాగారాలన్నిటికీ సోవియట్ యంత్రాగారాలే యంత్రాలను సర ఫరా చేసాయి. సోవియట్ ప్రవీణులే వాటిని స్థాపించారు. మరి 88 పారిశ్రా మిక యంత్రాగారాలు ప్రస్తుతచైనా ప్రజారిపబ్లిక్‌లో సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మింపబడుతున్నాయి.

చైనా తన జాతీయ ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించు కోటానికి అభివృద్ధిచేసుకో టానికి సోవియట్ దేశం చేసిన సహా యంలో అరువులు, అప్పులు యివ్వటం ముఖ్యమైన విషయం సోవియట్ దేశం మొట్టమొదటి సారిగా 1950 ఫిబ్రవ రిలో చైనా ప్రజారిపబ్లిక్‌కు చాలా అనుకూలమైన పరతులమీద 30 కోట్ల అమెరికన్ డాలర్ల అరువును యిచ్చింది.

సోవియట్ దేశం యిచ్చిన యీ అరు వుల ఫలితంగా చైనాప్రజా రిపబ్లిక్ దేశ పారిశ్రామికీకరణకు కావలసిన వాటినన్నిటినీ పొందగలిగింది. ఈ అరు వులకు చైనా తాను సాంప్రదాయికంగా చేసే యెగుమతులతో చెల్లింపు చేసుకొ న్నది. 1956-61 మధ్య సోవియట్ దేశం చైనాకు 210 కోట్ల రూ బళ్ళ విలువగల యంత్రాలు. యంత్రపరికరా లను యెగుమతి చేసింది చైనా పరిశ్ర మలకూ, వ్యవసాయరంగానికీ పెట్రోలు పదార్థాలు అవసరంయెక్కువని గుర్తించి సోవియట్ దేశం పాటాయెగుమతిని యే సంవత్సరానికా సంవత్సరం పెంచుతూ వచ్చింది. చైనాకు సోవియట్ దేశం యిచ్చిన పెట్రోలు. పెట్రోలు పదార్థాల మొత్తం 24 లక్షల టన్నులు ఈమొత్తంచైనాలో మొత్తం ఉత్పత్తి. అవుతున్న రాష్ట్రాల్లో సగం

ఈనాడు సోవియట్ దేశం. చైనాల మధ్య వ్యాపారం తగుమోతాదు పట్టిం దంటే అందుకు చైనా నాయకులు అనుసరిస్తున్న విధానాలే కారణం అని చెప్పవలసి వుంటుంది

చైనాతనకు యెదురైనకొన్ని యిబ్బందుల ఫలితంగా అప్పును చెల్లించ లేక పోతున్నదని గుర్తించి సోవియట్ దేశం 1961లో చైనా 1960లో చెల్లించవలసిన అప్పును వడ్డీలేకుండా ఎదుసంవత్సరాలలో చెల్లించుకోటానికి అనుమతించిన విషయం అందరికీ తెలిసిందే

చైనీస్-లాంగ్‌చున్ చైల్సేమూ, జాల్సీలోని చైనా కేంద్రాన్ని సోవి యట్-చైనీస్ సంస్థలోని సోవియట్ వాటాలనూ సోవియట్ దేశం చైనాకు యిచ్చివేసిందంటే అది కామికవర్గ అం తర్జాతీయతకు గౌరవంచూపటం గాక మరేమిటి?

సోవియట్ దేశం చైనాకు 21 000 సాంకేతిక నిపుణులను పంపటం 1 400 ప్రాజెక్టులను నిర్మించటం చైనాజాతీయార్థి కాభివృద్ధికి అత్యంతగా దోహదం చేసింది.

సాంకేతిక ప్రవీణులకు శిక్షణ

సాంకేతిక ప్రవీణులకు శిక్షణ నివ్వ టంలో సోవియట్ దేశ చైనాకుయెంత గానో సహాయం చేసింది. ఎనిమిదివేల మంది చైనా ఇంజినీరు ప్రవీణులు సోవి యట్ దేశంలో శిక్షణలను, విద్యాభ్యా సాన్ని పొందారు పదివేలమంది చైనీస్ యువకులు సోవియట్ దేశం లోని ఉన్నత విద్యాసంస్థలలో పట్టభద్రు లయ్యారు అనేకమంది చైనీస్ వారితో దకులుసోవియట్ దేశంలో ఉన్నతవిద్యనను పొందారు

ఈ విధంగా సోవియట్ దేశం చైనా జాతీయార్థికాభివృద్ధికి యెంతగానో సహాయపడింది. ఇటువంటి సహాయం చేయటం ప్రపంచ చరిత్రలో మరెక్కడా కనపించ దు.

రోదసీ నౌకలకు విద్యుచ్ఛక్తి

రాకెట్లు, స్పూత్నిక్‌లు, వాతావరణ పనిచేసే గ్రహాల మధ్య స్టేషనులు వీటిలో అమర్చివుండే కంట్రోలు సాధ నాలు, రేడియో సాధనాలు, ఇతర శాస్త్రీయ సాధనాలు అన్నీ విద్యుచ్ఛక్తి మీదనే ఆధారపడివుంటాయి. వాటికా విద్యుచ్ఛక్తి ఎక్కడనించి వస్తోంది? రాకెట్లలో రసాయనిక బ్యాటరీలు అమ రుస్తారు కొన్నిరోజులపాటు మాత్రమే తిరిగే స్పూత్నిక్ (ఉపగ్రహాలకు)కూడా బాటరీలే అమరుస్తున్నారు. కాని ఈరసా యనిక బాటరీలు చాలా బరువు ఈ భారం వల్లనే అమెరికా అంతరిక్షంలోకి వదిలిన "మెర్క్యురీ" అనే ఉపగ్రహం, 24 గంటలకంటే ఎక్కువ తిరగ లేక పోయింది. అదనపు బ్యాటరీలు పెట్టుకో వాలంటే బరువుఇంకా ఎక్కువ అవు తుంది. అప్పుడా ఉపగ్రహాన్ని భూమి నుండి పైకి పంపడమే అసాధ్యమవు తుంది.

అందుచేత రోదసీయాత్రలకు కేవలం రసాయనిక బ్యాటరీల మీదనే ఆధారపడ కూడదు ఇతర మార్గాలు కూడా అన్వేషించాలి సూర్యుడు అందుకు ఉపయో గిస్తాడు.

కృత్రిమ ఉపగ్రహాలతో ముఖ్యంగా వాతావరణ అని పనిచేసే గ్రహాల మధ్య స్టేషన్లలో-వుండే సాధనాలు పనిచేయ డానికి చాలా సంవత్సరాలుగా సూర్య రశ్మిని వినియోగించడం జరుగుతోంది. అందుకోసం సోలార్ బ్యాటరీ సెల్సును అమరుస్తారు అని సూర్యునినుండి వచ్చే వేడిమిని విద్యుచ్ఛక్తిగా మారుస్తాయి. శుక్ర, అంగారక గ్రహాలను గురించిన సమాచారాన్ని తెలుసుకోడానికి సోవి యెట్ యూనియన్ చేసిన ప్రయత్నా లలో ఈ సోలార్ సెల్సు ఉపయోగించ బడ్డాయి.

ఇటీవల శుక్రుని సమాచారం తెలు సుకోడానికి అమెరికావంపిన మేరినర్ 2-లో కూడా ఈ సోలార్ సెల్సు అమ ర్చబడ్డాయి. కాని అది శుక్రునివద్దకు వెళ్ళకముందే ఆసెల్సులో సగం పాడై పోయాయి. అదృష్టవశాత్తూ మిగతా సగం సెల్సు పాడవకుండా వున్నందువల్ల అది శుక్రునిదేరి కొంతసమాచారం సేక రించ గల్గింది.

సోలార్ విద్యుత్ యంత్రం

సోలార్ సెల్సులో కొన్ని లోపాలు లేకపోలేదు. చాలా సెల్సుకు పెడితే గాని కొన్ని కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించదు. శాస్త్రజ్ఞుల ఆలోచనల ప్రకా రం 1 లక్ష 80 వేల సెల్సు 4 కిలో వాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఒక్కొక్క సెల్సు 2 చదరపు సెంటీ మీటర్ల స్థలం ఆక్రమిస్తుంది. ఆ లెక్క 4 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కావాలంటే సెల్సుకోసం 27 చదరపుమీటర్ల స్థలం కావాలి. అదొక సమస్య అవుతుంది. కాని దీనికి మరో ఉపాయం వుంది. సూర్యకాంతిని శక్తివంతమైన విద్యు చ్ఛక్తిగా మార్చే చిన్నసైజు విద్యుత్ యంత్రాన్ని నిర్మించవచ్చు "ఆదెలా గంటే, పాదరసంతో నింపబడిన చిన్న బాయిలరు మీద అద్దం సహాయంతో సూర్యరశ్మికి కేంద్రీకరింపబడేటట్లు చేస్తే ఆ వేడికి పాదరసం మరిగి దాని ఆవిరి టర్బైనెరేటరును తిరిగేటట్లు చేస్తుంది. మనం నీటి ఆవిరిచేత టర్బైనెరేటరును తిప్పినట్టే అది.

ఈ సోలార్ విద్యుదుత్పత్తి యంత్రా లను ఇంకా రోదసీయాత్రలో ఉపయో గించి పరీక్షించలేదు. దానిలో పరిష్క రించవలసిన సాంకేతిక సమస్యలింకా వున్నాయి. ఉదాహరణకు. సూర్య రశ్మినివట్టి బాయిలర్ మీద కేంద్రీకరింప జేయడానికి కావలసినసైజులో అద్దాన్ని తయారుచేయడం, శాస్త్రజ్ఞులు, డిజై నర్లుఆసమస్యనుపరిష్కరించడానికి ప్రయ త్నిస్తున్నారు. ప్లాస్టిక్ ప్లేటు మీద కళాయిపూయడం ద్వారా అది చేయ వచ్చు. స్పూత్నిక్‌ను పైకి పంపేటప్పుడా అద్దంముడుచుకునివుంటుంది. స్పూత్నిక్ రోదసిలోకి వెళ్లి తిరగడం ఆరంభించిన తరువాత అది తెరుచుకుంటుంది. దాని వల్ల ఉత్పన్నమయ్యే అధిక వేడిమి వి రేడియేటరు ద్వారా నష్టపోకుండా ఉపాయం కూడా ఆలోచిస్తున్నారు.

రోదసీ విద్యుత్ యంత్రం

పైన చెప్పిన సోలార్ విద్యుదుత్పత్తి యంత్రంలో కూడా కొన్ని లోపాలు లేకపోలేదు. స్పూత్నిక్ నీడలోకి వచ్చి నప్పుడది పనిచేయ్యదు. అద్దంమీద సూర్య రశ్మి ఎప్పుడూ పడుతూవుండాలి. రోదసి లోని రేడియోయాక్టివ్ ఐసొటోపుల సహాయంతో పనిచేసే విద్యుదుత్పత్తి యంత్రాన్ని నిర్మిస్తే ఈలోపాలుండవు.

అమెరికన్లు పంపిన ఉపగ్రహాలు, ట్రాన్సిట్ 4-ఎ, ట్రాన్సిట్ 4-బి. లలో పెట్టిన ప్రసార యంత్రాలకు తమాదిరి ఐసోటోపిక్ విద్యుదుత్పత్తి యంత్రా లనుపయోగించారు. కాని అవి ఎక్కువ శక్తినిచ్చేవిలావు 2 7 వాటేజ శక్తిని మాత్రమే యిచ్చేవి ఈ యంత్రాలు పని చేసే విధానం ఇది: రేడియో ఐసొటో పులు శిథిలమవడం వల్ల ఉత్పత్తి అయ్యే వేడిమి థెర్మోకపుల్ బ్యాటరీల జాయిం ట్లను వేడిచేస్తుంది ఇలా వేడిక్కిన జాయింట్లకు, చల్లగావుండేజాయింట్లకు

(మిగతా రేవ పేజీలో)

చిత్రభూమి



జమీందారులకు వెళ్ళివా జమీందార్లు జమీందార్లే! శ్రీశంభు ఫిలిం'స్ 'పూజాఫలం' చిత్రంలో జమీందారులిద్దరూ నాగేశ్వరరావు

శ్రీ శంభు ఫిలింస్ "పూజాఫలము"

శ్రీ శంభు ఫిలింస్ వారి "పూజాఫలము" చిత్రమును 1964వ సంవత్సరం జూలై నామక్కగా జనవరి 1వ తేదీన విడుదలచేయుటకు నిశ్చయించారు. ప్రముఖ దర్శకుడు శ్రీ బి. ఎన్ రెడ్డి దర్శకత్వంలో నిర్మితమైన యీ చిత్రంలో ప్రముఖ నటీనటులు- నాగేశ్వరరావు సావిత్రి, జగ్గయ్య (గెస్టు), జమున, గుమ్మడి, రమణారెడ్డి, రేలంగి, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి మున్నగువారు నటించారు. నిర్మాత- శ్రీ దగ్గుపాటి లక్ష్మీ జాతీయణ చౌదరి, సంగీతం-రాజేశ్వరరావు

శ్రీవెంకటేశ్వర పూజామహిమ

బంగారు తిమ్మరాజుకథ:

గారి ప్రొడక్షన్స్ అనే సంస్థవారు బంగారు తిమ్మరాజు అనే చిత్రం తీస్తున్నారు పేరుబట్టి ఇదొక చారిత్రాత్మక కథ అనుకుంటారు కాని ఇది అన్ని గాథలవంటి చరిత్రయే అయినా ప్రధానంగా భక్తిరస ప్రధానమైనకథ పేడుగాడల వేంకటేశ్వరుని పూజామహిమ తెలియచేసేకథ "కథా వేంకటనాయకుడు" కలియుగంలో శ్రీ వేంకటేశ్వరుడే ప్రత్యక్షదైవం అన్నది ఆ కథానాయకుడు ప్రత్యక్షంగానే నిరూపించాడు శ్రీ వేంకటేశ్వరుని పూజ చేసి భారతీయుడు-ముఖ్యంగా ఆంధ్రుడు తరిస్తున్నది నిర్వివాదాంశం. వేంకటేశ్వరుని గాథల్ని మీద ఆధారపడిన చిత్రాలు తెలుగులో వచ్చి విజయంవహించి పరిఢవిల్లడ్డాయి ఈ బంగారు తిమ్మరాజు కథకూడా శ్రీ వేంకటేశ్వరుని మహిమతో విజయవంతం కాగలదని ఆశిస్తున్నాం ఈ చిత్రంలో కాంతారావు రాజబాబు రామకృష్ణ బాలకృష్ణ రాజశ్రీ గీతాంజలి మీనాకుమారి మొదలైనవారు నటిస్తున్నారు రచన శ్రీశ్రీ సంగీతం కోదండపాణి దర్శకుడు శ్రీ జి విశ్వనాథం.

రాజధానిలో చిత్రపరిశ్రమ: శ్రీనాగేశ్వరరావుతో సంభాషణ

(మద్రాసు ప్రత్యేక విలేఖరి)

కొంతకాలం వారం జగపతి పిక్చర్సువారి మూటీగు విజయా స్టుడియోలో జరిగింది ఆ సందర్భంలో ఈ చిత్రంలో నాయక పాత్రధారి, ఆంధ్ర చలనచిత్రంలో నటుడుగా ప్రఖ్యాతి పొందిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు మద్రాసు వచ్చారనీ, ఆ రోజు షూటింగులో పాల్గొంటున్నారనీ తెలిసి, వారిని కలుసుకోవాలని స్టుడియోకు వెళ్లాను స్టుడియో పూర్వంవలె ఎక్కువ హడావిడిగా లేదు ఇచ్చుమించుగా ఫ్లోరులన్నీ ఖాళీగా వున్నాయి. ఆ వేళ షూటింగు జగపతి పిక్చర్సువారిదే ఇది వరలో ఈ స్టుడియోలో వున్న ఫ్లోరులన్నీ షూటింగులతో నిండి వుండటమే కాక అనేకమంది ప్రొడ్యూసర్లు కాల్‌షీట్ కోసం స్టుడియో అధికారులను ఆశ్రయించవలసి వచ్చేది కాని ఈనాడు పరిస్థితి మారటానికి అనేక కారణాలు వున్నాయి అది మనకిప్పుడు అప్రస్తుతం

నాగేశ్వరరావుగారిని కలుసుకుని హైదరాబాదులో చిత్రపరిశ్రమనుగూర్చి అక్కడ ప్రభుత్వం ఈ పరిశ్రమకు చేయదలచుకున్నదీ. చేయబోయే సహాయ సంపత్తులను గూర్చి చర్చించాలనే కుతూహలంతో జగపతివారి సెట్టులోకి వెళ్లాను. వారప్పుడే ఉదయం షూటింగు మొదలించి కొద్దిసేపు చేస్తున్నారు భోజనాలు చేస్తున్నారు భోజనానంతరం నాగేశ్వరరావుగారిని కలుసుకుని మామూలు కుశల ప్రశ్నలిచ్చి పుచ్చుకున్నాం. ఆయన మళ్లీ మేకప్ సరిచేసుకుని, దుస్తులు ధరించి షూటింగుకు వెళ్లాలి ఆ సమయంలో నేను ఎక్కువ కాలం వారితో సంభాషించడం భావ్యం కాదు అది నిర్మాతలకు నష్టం కలిగిస్తుంది. మేమిద్దరం ఏదో మాట్లాడటం ప్రారంభించగానే దర్శకుడు శ్రీ మధుసూదనరావుగారు సరసులు సహృదయులు కనుక "నేను వెళ్లి లోకి వెడతానండి" అని వెళ్లిపోయారు. అయినా వారి సౌజన్యగతవారం రిజార్డు చేశారు. కల్యాణ్ జీ. సమాదరణ భావాన్ని నేను దుర్వినియోగం చేసుకోటం భావ్యంకాదని శ్రీ నాగేశ్వరరావుగారితో మేకప్ గదిలోకి వెళ్లి ఆయన మేకప్ చేసుకుంటుండగానే మా సంభాషణ సాగించాం. "హైదరాబాద్‌లో, మన చిత్రపరిశ్రమాభివృద్ధి ఎలావుంది" అని నేను ప్రశ్నించాను "ఏముంది ఆ సాఫీగా యథాప్రకారం సాగిపోతోంది ఎక్కువ చెప్పుకోవలసిన తతంగం ఏమీలేదు మా సారథీ స్టుడియోలో చిత్రాలు తీసుకుంటున్న కొందరు నిర్మాతలు మాత్రం అక్కడ ఆఫీసులు స్థాపించి వారివారి సాగించుకుంటున్నారు స్టుడియోలో ఉన్న రెండు ఫ్లోర్లలోను సాధ్యమైనన్ని సదుపాయాలు వారికిచేస్తూ, అవకాశంఉన్న సమయాల్లో

(మిగతా 5వ పేజీలో)

ఉత్తమ నటిగా లీలానాయుడుకు అమెరికన్ బహుమతి

ఇండో అమెరికన్ చిత్రం "హౌస్ హోల్డర్"లో నాయకి పాత్రను నిర్వహించిన లీలా నాయుడుకు "మేడే మౌనెట్" అనే అమెరికన్ పత్రిక ఈ సంవత్సరానికి ఉత్తమ నటిగా బహుమతి నిచ్చింది. ఈ చిత్రం విడుదలసందర్భంగా లీలానాయుడు ప్రస్తుతం అమెరికాలోనే వుంది. ఈ బహుమతి భారతీయ తారకు లభించడం ఇదే మొదటిసారి.

మహాబలేశ్వర్‌లో "దో బదన్" నిర్మాణం

శ్రీ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "దో బదన్" చిత్రం షూటింగు ఈ మధ్య వారం రోజుల పాటు మహాబలేశ్వర్‌లో జరిగింది ఇక్కడే ఒక పాటను కూడా చిత్రీకరించారు ఈ చిత్రంలో ఆశాపరేఖ్, మనోజ్‌కుమార్, మన్ మోహన్ కృష్ణ, మొదలైనవారు నటిస్తున్నారు.

రఘురాం ఫిలిమ్స్ వారి "కలవారికోడలు"లో ఎన్. టి. రామారావు. కృష్ణకుమారి

కలవారికోడలులో హాస్యరసం

రఘురాం ఫిలిమ్స్ వారి "కలవారికోడలు" షూటింగు పూర్తి కావచ్చింది మిగతా కార్యక్రమం పూర్తిచేసి జనవరిలో విడుదల చెయ్యటానికి నిర్మాతలు నిశ్చయించారు. ఈ చిత్రంలో ప్రేమ కరుణరసఘట్టాలతో పాటు హాస్యరస ప్రభావమైన ఘట్టాలకేకం ఉన్నాయనీ, ఈ ఘట్టాలన్నీ మామూలు పంథాలోని చౌకబారు హాస్యం కూకుండా, కడుపుబ్బ నవ్వించే ఉత్తమహాస్యంగా రూపొందిస్తున్నారనీ తెలుస్తోంది. ఈ హాస్యరస పాత్రలు అంజి, భీమారావు హాస్యం ఈ మె ఒక అందాల భరిణ అంజి, భీమారావు ఆమెను ప్రేమించి ఒకరికి తెలియకుండా ఒకరు ఆమెను కలుసుకుని, ప్రయణ కలాపం సాగించి ఆమెను పెళ్ళి చేసుకోవాలని అనేకవిధాలుగా తంటాలు పడుతుంటారు. కాని హాస్యకుమార్తం భీమారావు మీదనే ప్రేమ. అంజి ఆమెతో ఆమెయింట్లోనే ఉన్న బంధువు కావటం చేత వేయికళ్ళతో ఆమెను కనిపెడుతూ భీమారావును ఆమె కలుసుకోకుండా అనేక సమయాలలో అడ్డుపడుతుంటాడు ఇతని బారినుంచి తప్పించుకుని భీమారావును కలుసుకోవాలని ఆమె ఎన్నో ఎత్తులు వేస్తుంటుంది అన్నిటికీ అంజి గాడు పానకంలో పుడకలాగ అడ్డుపడుతుంటాడు. ఇటువంటి ఘట్టాలతో వారివారి హావభావ చేష్టాదులతో నటీనటులు గీతాంజలి, పద్మనాభం, చలం ఒకరినిమించిఒకరు ఎత్తుకు పైఎత్తుల నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించగలరని ఈమధ్యనే జరిగిన షూటింగులో ఒక సెట్టు చూసినప్పుడు తెలిసింది. త్వరలోనే పూర్తిచేసి ఈ చిత్రం ఆంధ్ర దేశమంతటా విడుదల చేస్తారని ఆశిస్తున్నాం. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, రమణారెడ్డి, మార్యకాంతం, కృష్ణకుమారి, గిరిజ, మొదలైనవారు నటిస్తున్నారు, రచన శ్రీ నార్ల చిరంజీవి. సంగీతం శ్రీ చలపతిరావు నిర్మాత దర్శకుడు శ్రీ హేమాంబరధరరావు

ఉత్తరమేదో వచ్చినట్లుంది బహుశా ప్రేమలేఖ కావచ్చు శ్రీ శంభుఫిలింస్ "పూజాఫలము"లో సావిత్రి

బాబూ మూవీస్ "మూగమనసులు"లో నాగేశ్వరరావు. జమున

ప్రమీలార్జునీయం ప్రారంభోత్సవం

యన్. ఆర్. ఫిలిమ్సువారు "ప్రమీలార్జునీయం" షూటింగు ప్రారంభోత్సవము చేసారు. ఇది మద్రాసులోని హాహినీ స్టుడియోలో జరిగింది. చిత్రలోకంలో పెద్దలనిపించుకుంటున్న వారు కొందరు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి హాజరైనారు. ప్రమీలార్జునీయం చాలా రసవత్తరమైన గాథ. భారతవీరుడైన అర్జునుని వీర శృంగారగాథలలో ఇది ఒకటి పూర్వకావ్యాలు కొందరు దీనిని కావ్యంగా, నాటకంగా రచించారు ఆంధ్రదేశంలో పూర్వం ప్రదర్శించబడి ప్రజాదరణపొందిన నాటకాలలో ఇది ఒకటి. కనుక దీనిని చిత్రీకరించటానికి పూనుకున్న యన్. ఆర్. ఫిలిమ్సువారు అభినందనీయులు. ఇంతటి మహత్తర గాథను చిత్రీకరించటానికి అనుభవశాలియైన దర్శకుడు చాలా అవసరం. ఈ చిత్ర లో యన్. టి. రామారావు, కాంతారావు. సావిత్రి మొదలైనవారు నటిస్తున్నారు, దర్శకుడు శ్రీ మల్లి కార్జునరావు

"పూర్ణిమ"లో మొదటిపాట రికార్డింగు

రూపికళా పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న "పూర్ణిమ" చిత్రంలోని మొదటిపాటను కొందరు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి హాజరైనారు. ప్రమీలార్జునీయం చాలా రసవత్తరమైన గాథ. భారతవీరుడైన అర్జునుని వీర శృంగారగాథలలో ఇది ఒకటి పూర్వకావ్యాలు కొందరు దీనిని

"సాజన్ కీ గలియాఁ"లో జలక్రీడల దృశ్యం చిత్రీకరణ

ఫాలీమిస్త్రీ ప్రొడక్షన్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "సాజన్ కీ గలియాఁ"లో జలక్రీడల దృశ్యం చిత్రీకరించడం జరిగింది రాజమహాలులో, రాకుమారులు ఉపయోగించే సరస్సు పద్ధతిలో ఈ సెట్టు ఫిలింస్థాన్ స్టుడియోలోమహోజ్వలంగా నిర్మించబడింది. జహీదా షూటింగులో పాల్గొంది దేవానంద్. సాధనా ముఖ్య భూమికలు నిర్వహిస్తున్న ఈ చిత్రంలో పదిన్ చౌదరి. ధూమల్. రాజేంద్రనాథ్. ఉల్లాస్, మోహన్ చోటే కూడా నటిస్తున్నారు దర్శకుడు రాజ్‌ఖోస్లా. హసరత్ జైపురి పాటలకు శంకర్ జైకిషన్ సంగీతం సమకూర్చారు. ఈ చిత్రానికి నిర్మాత ఫాలీమిస్త్రీయే ఛాయాగ్రహణం కూడా నిర్వహిస్తున్నారు.



"లీడర్" చిత్రంలో వైజయంతిమాల

"షికారి" చిత్రంలో ఆజీత్



జగపతి వారి "ఆత్మబలం"లో గిరిజ. రేలంగి

ఆత్మబలంలోని ఒక అందాల దృశ్యం

జగపతి పిక్చర్సువారి ఆత్మబలంలోని ఒక అందాల దృశ్యం గ్రీదటి వారం విజయా స్టుడియోలో షూటింగు జరిగింది నాయకీ నాయకులు తమ ప్రేమ పారవశ్యంలో మధుర స్వప్నాలు కంటూ అనుభవించే ఆనంద దృశ్యం అది విజయా స్టుడియోలోని ఒక ఫ్లోరులో కనులు మిరుమిట్లు గొలిపే రంగు రంగుల అలంకారాలతో, సకల కళాశోభితంగా ప్రకాశిస్తున్న దృశ్యం గగనసీమలో విహరిస్తున్నట్లు పూలతో, తళతళతో, వేడుకలతో నిండిన ప్రేమికుల ఉద్యానవనం. సెట్టు నేత్రపర్వంగా నిర్మించబడివుంది కళా దర్శకుడు శ్రీ సుబ్బారావు తమ కళా నైపుణ్యమంతా వినియోగించి, చాలా శోభాకరంగా సెట్టును తయారు చేయించారు ఆయన ఊహాదృశ్యాలకు, తగిన కళాకాంతులిచ్చి ప్రకాశం వచ్చే లైటింగుతో ఛాయా గ్రాహకుడు శ్రీ నాగేశ్వరరావు సెట్టున తనూ దేదీప్యమానంగా తీర్చి దిద్దారు శ్రీ మహాదేవన్ సమకూర్చిన మధుర గాన పూరితమైన మంజుల గీతాన్ని నాయకీ నాయకులు పాడుతూ తమ ఊహా సౌధాలకు రూపకల్పన చేసుకుంటారు ఈ మనోహర దృశ్యాన్ని దర్శకుడు శ్రీ మధుసూదనరావు ప్రేయసీ ప్రియుల సహజ స్వాభావిక సౌకుమార్యముతో సృష్టించి, చిత్రించారు ఈ దృశ్యంలో నటించిన నాయకీ నాయకులు సరోజాదేవి, నాగేశ్వరరావు. ఈ చిత్రంలో జగ్గయ్య, రేలంగి, నాగయ్య, గుమ్మడి, కన్నాంబ, సూర్యకాంతం, గిరిజ మొదలైనవారుకూడా నటిస్తున్నారు.

"అప్‌కి పర్ ఛాయియాఁ" చిత్రంలో సుప్రియచౌదరి

'అప్‌కి పర్ ఛాయియాఁ'

నిర్మాత దర్శకుడు మోహన్ కుమార్ నిర్మిస్తున్న "అప్‌కి పర్ఛాయియాఁ" షూటింగు ఈమధ్య వదిరోజులపాటు నిర్విరామంగా కొనసాగింది, సుప్రియ చౌదరి ధర్మేంద్ర ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. పీరుగాళ, శశికళ, సురేష్ ఓంప్రకాష్ కూడా నటిస్తున్నారు. రాజా మెహదీ అలీఖాన్ వ్రాసిన పాటలకు మదన్ మోహన్ సంగీతం సమకూర్చుతున్నారు.

"డాక్టర్ చక్రవర్తి"

అన్నపూర్ణా పిక్చర్సువారి "డాక్టర్ చక్రవర్తి నిర్మాణం సారథీ స్టుడియోస్‌లో అతిమరుకుగా సాగుతోంది క్రిందటి గురువారంనాడు డాక్టర్ చక్రవర్తి ఇంటి సెట్టుమీద షూటింగు జరిగింది. షూటింగులో నాగేశ్వరరావు జావక పాల్గొన్నారు. మాధవీదేవి ఎడ చక్రవర్తి చూపిస్తున్న వాత్సల్యాన్ని అపార్థం చేసుకుని అతనిభార్య హేయంగా మాట్లాడే ఈ దృశ్యాన్ని దర్శకుడు శ్రీ అదుర్తి సుబ్బారావు చిత్రీకరించారు. కెమరాను సెల్వరాజ్ నిర్వహించారు

నిర్మాత శ్రీ మధుసూదనరావు గార్ని చిత్రం ఎప్పుడు విడుదల చేస్తారని చిత్రభూమి విలేకరి అడుగగా ఒక తేదీ అంటూ నిర్ణయించలేదని అయితే వచ్చే యేడాది మార్చి 20వ తేదీన శ్రీ నాగేశ్వరరావు అమెరికాకు వెళ్తున్నారని అలోగానే చిత్రాన్ని పూర్తిచేసే వుద్దేశ్యం వుందని అన్నారు మరో ప్రశ్నకు సమాధానమిస్తూ హైదరాబాదులో చిత్రపరిశ్రమ అభివృద్ధి చెందడానికి మద్రాసులో తెలుగు నిర్మాతలను ఇక్కడకు ఆకర్షించాలనీ, అందుకుగాను కొత్త స్టుడియోలను నిర్మించేబడులు ఉన్న ఈ సారథీ స్టుడియోలో అధిక సంఖ్యలో ఒకేసారి చిత్రాలను నిర్మించుకోడానికి వీలుగా సౌకర్యాలను ఏర్పాటు చేసుకుంటే ఖర్చు కలిసివస్తుందనీ అందుకు ప్రభుత్వ సహాయం అవసరమని అన్నారు.

అన్ని సౌకర్యాలుగల మద్రాసును విడిచి ఇక్కడకు శాశ్వతంగావచ్చి చలనచిత్ర పరిశ్రమకు ఖాందిపలికిన నిర్మాత శ్రీ మధుసూదనరావు గారి అభిప్రాయంతో ఏకీభవించి తగిన సహాయం ప్రభుత్వం చేస్తుందని ఆశిద్దాం.

పిట్టపోరు

(5వ పేజీ తరువాయి)

కాచేలా ఎదురుచూడసాగాడు. వత్రికల వాళ్ళఅంగీకారపుటుత్తరంకోసం ఎదురుచూసే కథకుడిలా మిత్రుల్లో ఎవరు వరుడైనా "తనకు వివాహాభోజనము దొరుకుతుందీ గదా" అని "అతని తపన

ఆరోజు—

ఉబుసుపోకకనీ, తన వివాహ ప్రయత్నాలకు వాడిగాను, రస్సెల్ వ్రాసిన "మేరేజ్ అండ్ మోరల్స్" పుస్తకము చదువుతున్న శంకరానికి పోస్టుమన్ కేక అంతరాయం కలిగించింది. వెళ్ళి పుచ్చాకోగా కవరందుకున్నాడు. శుభలేఖ నుంచి "కుసేగా" వాసిన గుప్పుమంది మొహం చేటంత చేసుకుని కవరులోనుంచి శుభలేఖతీసి చదివాడు

అతని మొహం ప్రకాశవంతమైంది! లోపలికి పోతూ అప్రయత్నంగా గొణుక్కున్నాడు "ఆనందరావూ అసాధ్యుడేపే" అని.

అటు వెన్నెల- ఇటు చీకటి

(5వ పేజీ తరువాయి)

వన్నగా వుంటాయని 'రివర్ క్యూరీ' ప్రకటనలోని లొమ్ములాగా వుంటాడని ఊహించుకుంటుంది ఆమె అలా ఊహించుకోవడం వాస్తవంకాకపోయినాఆమె చెప్పేమాటలు వినక తప్పదు గదా! ఆమెకు పిల్లలంటే యిష్టంలేదని శాంతకు తెలుసు! 'ఫెలారా లేక్చరర్ గర్భవతి' అని అనిపించుకోవడం తనకిష్టంలేదని మాటల సందర్భంలో ఒకసారి అన్నది కూడాను. పిల్లలతల్లి కావడం ఈనాటి పత్నీతకు విరుద్ధం!

మళీల ఒకరోజున వరలక్ష్మితోకొంచెం కటువుగా "నీ కుర్రవాణ్ణి చూస్తే శాంతకు అన్నముతిన బుద్ధికావడంలేదని చెప్పింది. వాకెతో బాధపడేసింది శాంతంచెప్పుకున్న బాధ వరలక్ష్మికి చేసివుండాలి. కాని ఆమె తనబాధను వ్యక్తం కానివ్వలేదు ఆరేడురోజులే ఆమె ఒకవారంరోజుల్లో తిరిగివస్తానని కుర్రవాణ్ణి తీసుకుని తన స్వగ్రామం వెళ్ళిపోయింది మళీలకు ఏమనిపించిందో వాకు తెలియదు గాని వేనుమాత్రం ఆమెయిక తిరిగి రాదని అనుకున్నాను ఆమెతిరిగి రాకపోవడమే మంచిది లేకపోతే ఏమిటి? 'శాకిపిల్ల శాకికి ముద్దు!' అయినా పిల్లలు లేని వాళ్ళకు బిడ్డలని ఏం తెలుస్తుంది?

వరలక్ష్మి వెళ్ళిపోవటంతో మళీ మాకు యిబ్బంది ఏర్పడింది మళీ లేవటం లేదన్నది. అప్పుడప్పుడు వేనుకూడా ఆమెకు సహాయపడుతున్నాను. ఏడు రోజులు గడిచాయి. వరలక్ష్మిపిల్లవాణ్ణి నదిలేసి తిరిగొచ్చింది. వాళ్ళాశ్చర్యము. శాంత చేశాయి!

వరలక్ష్మి రావటంతో మరల మా కార్యక్రమం యథాప్రకారముగా సాగిపోతున్నది. ఆమెకేస్తున్న వంటకాలు తినేమేమూ పరిపూర్ణసుఖం అనుభవిస్తున్నాం. మాయింటికి అతిథులుగా వచ్చినవాళ్ళు వరలక్ష్మిని ప్రశంసించకుండా వెళ్ళటము లేదు.

వరలక్ష్మి ఇదివరలో మాదిరిగా లేదు. మాట్లాడటం తగ్గించివేసింది తనపనేమో తానేమో! కొంచెము విచారంగాకూడా వుంటున్నది! ఎవరూ లేనప్పుడు—ఇది వరలో తనకొడుకు కూర్చునే చోటికెళ్ళి నిలబడి అశ్రువులు రాల్చివేసింది. తనభర్త పిచ్చివాడై తనను వదిలివెళ్ళిపోయాక ఆ కొడుకును చూసుకొని జీవిస్తూ వుండేది ఇప్పుడాకొడుకుకూడా తనవద్దుట లేదు. ఎక్కడో తెనాలిదగ్గర పల్లెటూళ్లోతన మునిలితల్లి దగ్గర వుంటున్నాడు. ఆతల్లి వారానికొక పుత్తరం రాయిస్తూవుంటుంది. పిల్లవాడి ఆరోగ్యాన్ని గురించి ఆ పుత్తరము ఆదినరోజునమాత్రం చదివి చుకొని సంతోషపడుతుంది. ఎప్పటికైనా వాడు పెద్దవాడై తనను సుఖపెట్టక పోతాడా? అని ఆమె ఆశ!

ఒకరోజున వాకూ మళీలకు బాగా తెలిసిన మిత్రుడు ఢిల్లీనుంచి వచ్చాడు హోటల్లో దిగి టెలిఫోన్ చేశాడు— తమ తనభార్యావల్నామని! ఆ రోజు సాయంత్రము మాయింటికి భోజనానికి రమ్మనిచెప్పి— వెంటనే బయలుదేరి యింటికెళ్ళాను. అప్పటికే మళీలకంటే కొచ్చింది ఏమిద్దరమూ కలిసి ఢిల్లీనుంచివచ్చిన ఆ దంపతులను ఎలా వత్కరించాలో ఏమేమిచేయించాలో చర్చించుకొని వరలక్ష్మిని పిలిచి ఏమేమి పదార్థాలు చేయాలో వివరంగా చెప్పాము వంట అద్భుతముగా వుండాలన్నాం నీ కీర్తి ప్రతిష్ఠలు ఢిల్లీలాకా వ్యాపించాలని ఆమెను ఉసిగొల్పాం అలాగేనన్నది ఆమె అనుకున్నట్టుగానే పదార్థాలన్నీ బాగా కుదిరాయి ఢిల్లీనుంచివచ్చిన మిత్రుడు అతనిభార్యా. వరలక్ష్మిచేసిన వంటకాలు రుచిచూసి— ఎంతో మెచ్చుకున్నారు మిత్రుడి భార్య— 'వరలక్ష్మిని ఢిల్లీ తీసుకెడతాను— మాతో పంపించకూడదూ?' అనికూడా అడిగింది. కాని మా ఆవిడ వరలక్ష్మిని పంపించడానికి ఒప్పుకోలేదు కాకపోయినా అసలు వరలక్ష్మికి అంత దూరము వెళ్ళటం యిష్టంలేదన్నది

ఢిల్లీనుంచి వచ్చిన దంపతులను మాయింటికి భోజనానికి పిలిచి మేము సంతృప్తిపడ్డాగాని—ఆరోజునలసంతృప్తికరమైన విషయమొకటి జరిగింది ఆ రోజునే ఆఫీసు చిరువామాకు వరలక్ష్మి తల్లిదగ్గరనుంచి పుత్తరము వచ్చింది. ఆ పుత్తరములో— వరలక్ష్మి కొడుకుకు చాలా ప్రమాదముగా వున్నదని, బతుకుకాడనే నమ్మకము లేదని వెంటనేఆమె బయలుదేరి రావాలని వున్నది. ఆ పుత్తరము మళీలకుచూపించి— వరలక్ష్మిని పంపించివేద్దామని అన్నాను. కాని అందుకు మాఆవిడ ఒప్పుకోలేదు ఢిల్లీనుంచివచ్చిన దంపతులను భోజనానికి పిలిచి—మధ్యలో యిలాదిస్తే మనము ఆశాన పాలవుతామన్నది. ఆకుర్రవాడు ఎప్పుడూ అనారోగ్యంగానే వుంటాడు. ఒక రోజు ఆలస్యమైతే ఏమి మునిగిపోదు రెమ్మన్నది చివరకు ఆమె పిలవనుపాటించి వరలక్ష్మిని ఆ పుత్తరం ఆరేడురోజు వుదయం యిచ్చాను. ఆ పుత్తరం యిస్తూ ఓచిన్న అబద్ధంకూడా ఆడాను — చిన్న అతిథులను సత్కరించటంలో నిమగ్నమై వుండి పుత్తరం యివ్వడ మరచిపోయానని!

ఆ పుత్తరం చదివి వినిపించినప్పుడు ఆమె మొదలుకొట్టిన చెట్టులాగా కింద వాలిపోయింది కొంచెం సేపటికి ఆమె తెరుచుకొనిఉన్నటనే వెడతానని బయలుదేరింది.

బస్సుదాకా వెళ్ళి సేవంపించివచ్చాను ఆమెను రకరకాలుగా ఓదార్చాను కొంటనే కుర్రవాణ్ణి తీసుకొని పట్నంవచ్చెయ్యమన్నాను ఎవర్నైనా డాక్టరుకు చూపించి చికిత్స చేయించగలవని మాట కూడా యిచ్చాను.

రోజులు వారాలు, నెలలు గడిచాయి వరలక్ష్మి తిరిగిరాలేదు ఆమె కుర్రవాడి ఆరోగ్యంవిషయంకూడా మాకు తెలియలేదు నెమ్మదిగా మేము వరలక్ష్మిని, ఆమె కొడుకునూ మరచిపోయాం కూడాను మా బంధువులలో ఒకామెను పిలిపించుకొని వంటచేయించుకుంటున్నాం మా జీవితం యథాప్రకారం గడిచిపోతున్నది;

ఒకరోజు సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేటప్పటికి ఇంట్లో వరలక్ష్మి కన్పించింది మనిషి చాలా విచారంగా వున్నది

"నీ కుర్రవాడు బాగున్నాడా?" అని ప్రశ్నించాను

నా ప్రశ్నకు ఫలితభావం ఆమెలో వ్యక్తమైనట్టు లేదు. కళ్ళను పమిటచెంగుతో తుడుచుకుంటూ ఆమె మాట్లాడలేదు. మళీల చెప్పింది—ఆ రోజున వరలక్ష్మి యిక్కడి నుంచి వెళ్ళినరోజుఉదయమే మరణించాడట! ఆమె భర్త తప్పుడు పత్రికలో ఉన్నాడని ఎవరో తెలిపితే చూడడానికని వచ్చిందట!

వరలక్ష్మి కుర్రవాడు పోయాడని విన్నప్పటికి నాకెంతో బాధవేసింది. ఆ రోజున ఆమెను నివారించి చాలాపెద్ద అపరాధం చేశానేమో అనిపించింది.

ఆ సంఘటన గుర్తు కొచ్చినప్పుడల్లా నా హృదయము చివుక్కుమంటుంది. ఈ జీవితము ఒక చిక్కుముడి వంటిదని, ఒకవైపున వెన్నెల, మరొకవైపున చీకటి ఒకవైపున కల్లోలమూ మరొకవైపున కల్లారమూ— ఈరెంటియొక్క కలయికకు మారుపేరే జీవితమని అని పిస్తూఉంటుంది.

రంగపతి

(4వ పేజీ తరువాయి)

పేరు కాళ్ళు బ్రాహ్మల్లోను, రాజుల్లోను మాలవాళ్ళల్లోను ఉన్నారు. పెళ్ళికొడుకుని ఒక్క ఉదుటన అంగీకరించడం మరి సామాన్యమా! అల్లుడంటే ఒక క్రొత్త జీవిని తమలో కలుపుకొనడమాయె ఎన్ని అర్హతలుఉంటే ఒక మనిషి తమలో కలిసిపోతాడు. సుభద్రమ్మకు ఎవరినీ ఏమనడానికి పాలుపోలేదు. 60 శాతం మొగుణ్ణి, 30 శాతం కూతుర్ని 10 శాతం అల్లుణ్ణి తిట్టిపోసింది. 'ఎందుకమ్మా అట్లా తిడతావు కుశగా పెళ్ళి చేసుకుంటే, కులసుడేనట, కారు డ్రైవరట, పరో ఫరవాలేదు సర్దుకుపోయి చుకుంటాడులే అని వారించింటే అక్కమ్మ పరిదిది. తతిమ్మావాళ్ళు కూడా అలాగే అన్నారు. కాని సుభద్రమ్మ కడుపు తరుక్కుపోతుంది ముక్కు మొగం తెలియని వాణ్ణెవణ్ణో అల్లుడనుకోవడం ఒక్క విశాన అయ్యేపనా! ఇన్ని సంవత్సరాలు కడుపున పెట్టుకొని పిల్లను సాదితి ఇదుకేనా!

మురారి ఏమనినప్పటికీ ఇప్పుడు ఊళ్ళో వాళ్ళు గుట్టలువడి చెప్పుకుంటున్నారు. మామూలు పెళ్ళిళ్ళను గురించే గ్రామాల్లో ఉన్నవి లేనివి కల్పించుకొని కోరూర్యుకు టూ పరిరోజులు చెప్పుకుంటారు. ఈ మురారివేసిన లోకోత్తర వివాహాన్ని గురించి ఎందుకు చెప్పకోరు! యుద్ధానికి ఎంత చరిత్ర ఉందో పెళ్ళికి అంత చరిత్ర ఉంది ఇచ్చి పుచ్చుకోవటాలు, పందేళ్ళు పాకాలు, విందులు వియ్యాలు బంధువులు వస్త్రాయిలు ఇంకా ఇలాంటి ఎన్నో సంధదులతో కూడుకొని యున్న పెళ్ళి అన్న రెండు అక్షరాలను మురారి ఎంత కారుచౌకగా చేశాడు! ఇలాంటిపనీ ప్రపంచంలో మురారి తప్ప ఎవరు చేయగలరు! ఒకస్త్రీని పురుషునితో శాశ్వతంగా కలపడం అన్న డిక్షనరీ అర్థమే మురారి ముందున్నది గాని దానికున్న సాంఘికవ్యూహానిర్మాణం అతనికి తెలిసి ఆమెన బుద్ధిని ఆనందిస్తే వాకదిలి చలేక పోయింది పెళ్ళికి మురారి ఎంత నిరాడంబరమైన పరికరాలనిచ్చాడో అంతనిరాడంబరమైన పరికరాన ఏ సంఘసంస్కర్తా ఇవ్వలేడు దేశంలో ఉన్న పెళ్ళిళ్ళన్నీ చెయ్యమని మురారి చేతికి ఇస్తే వెనకాలాడు కాకయనకు అక్కరలేదు మాసాలు, పక్షాలు అక్కరలేదు. రెండురోజుల్లో అందరి పెళ్ళిళ్ళూ చేసి అక్కడపెడతాడు పెళ్ళికూతుళ్ళు పెళ్ళికొడుకులు పాయిగానే ఉంటారు కాని వాళ్ళతండ్రులు హాహాకారాలు చేస్తారు. వాడ్యగాడు పోయాడు హాహాకారాలు చేస్తారు పురోహితులు హాహాకారాలు చేస్తారు పదిమంది వెపేవాళ్ళు. లైట్లు వెలిగించేవాళ్ళు హాహాకారాలు చేస్తారు. మురారికి ఒక్క పెళ్ళిళ్ళ పనులేవా అవతల ఎన్ని పనులున్నాయి సుభద్రమ్మ పెళ్ళి పోయి తరువాత మురారిచేతులు కాలు కొనవలసి వచ్చింది

(ఇంకా వుంది)